# <u>అదివో అల్లదివో</u>

**రచయిత:** శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య
**తాళం:** ఏక తాళం
**రాగం:** మధ్యమావతి రాగం
**క్రియలు:** 4

**<u>పల్లవి:</u>** అదివో అల్లదివో శ్రీహరివాసము |
పదివేల శేషుల పడగలమయము ||

**<u>చరణం-1:</u>** అదె వేంకటాచల మఖిలోన్నతము |
అదివో బ్రహ్మాదుల కపురూపము ||
అదివో నిత్యనివాస మఖిలమునులకు |______2
అదె చూడుడు, అదె మ్రొక్కుడు, ఆనందమయము
(అదె చూడుడదె మ్రొక్కుడానందమయము) || || అదివో ||

**<u>చరణం-2:</u>** చెంగట నల్లదివో శేషాచలము |
నింగినున్నదేవతల నిజవాసము ||
ముంగిట నల్లదివో మూలనున్న ధనము |____2
బంగారు శిఖరాల బహు బ్రహ్మమయము || || అదివో ||

**<u>చరణం-3:</u>** కైవల్యపదము వేంకటనగమదివో |
శ్రీ వేంకటపతికి సిరులైనవి ||
భావింప సకల సంపదరూప మదివో |________2
పావనములకెల్ల పావనమయము || || అదివో ||

Kshetra Carnatic Classical Music, Kuchipudi and Western Dance Classes
(Online/Offline)
Anjali Sudheer Bandari - **+91 9966200544.** Copyright © www.meanjalisudheer.com